క్లుప్తంగా

మోసం చేసేందుకే శంకుస్థాపనలు

బీజేపీ మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్

కేశంపేట: బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఎన్నికల కోడ్ వస్తుందనే ఉద్దేశ్యంతోనే గ్రామాల్లో శంకుస్థాపనలు చేశారని బీజేపీ మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని సంగెం గ్రా మంలో బీజేపీ కార్యకర్తలతో సమావేశమయ్యా రు. ఈ సందర్భంగా నర్సింహయాదవ్ మాట్లాడుతూ.. పదేళ్లుగా పట్టించుకోని నాయకులు ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసే శంకుస్థాపనలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా బీజేపీ గెలుపును ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో నరేందర్‌రెడ్డి, తిరుపతి, శ్రీనివాస్, చందు, జంగ య్య, ఆంజనేయులు, భూపాల్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరి

షాబాద్ సీఐ యాదయ్యగౌడ్



షాబాద్: సైబర్ నేరాలపై ప్రతీ ఒక్కరు అవగాహన పెంచుకోవాలని షాబాద్ సీఐ యాదయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన పీఎస్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. అపరిచిత నెంబర్ల నుంచి వచ్చే లింకులను ఓపెన్ చేయొద్దని సూచించారు. ఓటీపీ ఎవరు అడిగినా చెప్పవద్దన్నారు. బహుమతి లేదా లాటరీ వచ్చిందని మొదట కొంత మొత్తం డబ్బు చెల్లించాలని చెబితే వారికి డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయవద్దన్నారు. బ్యాంక్ కేవీసీ అప్‌డేట్ కోసం ఎనీ డెస్క్ యాప్ వేసుకోవాలని సూచిస్తే వాటిపై స్పందిచవద్దన్నారు. ఉద్యోగం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు, మీరు సెలెక్ట్ అయ్యారని చెప్పి ముందుగా ఫార్మాలిటీస్ కోసం డబ్బులు కట్టాలని అడిగితే అది మోసమని తెలుసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో మీ డబ్బు పెట్టుబడిగా పెడితే తక్కువ సమయంలోనే రెండింతలు, మూడింతలు అవుతాయని చెబుతుండే వారిని నమ్మొద్దని చెప్పారు. అపరిచిత వ్యక్తులు పంపిన క్యూఆర్ స్కాన్ చేయడమంటే డబ్బులు మీ ఖాతాలో నుండి పంపడం, అంతేగాని డబ్బులు మీ ఖాతాలోకి రావడం కాదన్నారు. ఫోటోలను వీడియోలను రికార్డ్ చేస్తారు వాటిని నగ్నంగా మార్ఫింగ్ చేసి మీ స్నేహితులకి, బంధువులకి పంపిస్తామని చెప్పి డబ్బులకోసం బెదిరిస్తారు. ప్రజలందరు అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలన్నారు.

కుల సంఘం నేతలు పార్టీలకు వత్తాసు సరికాదు

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోపాల్



చేవెళ్ల: కుల సంఘం నాయకులు పార్టీలకు అతీతంగా ఉండకుండా బీఆర్ఎస్ అధ్యక్షుడిగా మాట్లాడడం సరికానది కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర గోపాల్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కురుమ సంఘం మండల అధ్యక్షుడు కసిరె వెంకటేశ్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడిగా మాట్లాడుతూ.. జాతీయ కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం సరికాదన్నారు. ఆయన కురుమ సంఘం అధ్యక్షుడిగా ఏం చేశారో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గొర్రెల కాపరుల నుంచి డీడీ కట్టించుకుని ఇప్పటికీ పంపిణీ చేయడం లేదు వాటిపై ప్రశ్నించరేం అని నిలదీశారు.

'కమలం' గూటికి కాంగ్రెస్ శ్రేణులు



బీజేపీలో చేరిన మల్కాపహాడ్, దేవులనాయక్ తండా వాసులు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలం మల్కాపహాడ్, దేవులనాయక్ తండా వాసులు శుక్రవారం బీజేపీలో చేరినట్లు గిరిజన మోర్చా మండల కమిటీ అధ్యక్షుడు విఠల్‌నాయక్ తెలిపారు. బీజేపీ నేత పాలమూరి విష్ణువర్దన్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లి బీజేపీలో చేరారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, రాంచందర్, శంకర్, సంతోష్, నాగేశ్, లీలాబాయ్, లక్ష్మి, తులసి తదితరులు పాల్గొన్నారు.


పోలీసుల తనిఖీలు.. నగదు పట్టివేత

శంకర్‌పల్లి: పోలీసుల తనిఖీలో భారీగా నగదు పట్టుబడింది. మోకిల పోలీసులు జన్వాడ చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం సాయంత్రం తనిఖీలు చేపట్టారు. అయితే వాహనాలను తనిఖీ చేస్తుండగా ఓ కారులో రూ. 1,50,000 నగదు పట్టుబడింది. నగదుకు సంబంధించి సరైన పత్రాలు చూపించకపోవడంతో పోలీసులు నగదును స్వాధీనం చేసుకొని.. అధికారులకు అప్పగించారు.

నిద్రావస్థలో 'నేను సైతం'

ఎటువంటి సంఘటననైనా ముందుగా పసిగట్టే మూడో కన్ను నిద్రావస్థలో ఉంది. పాలకుల నిర్లక్ష్యంతో నిఘా నేత్రం నేడు గుడ్డిదయింది.

- దాతల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు
- రెండేళ్లుగా పనిచేయని వైనం
- పట్టించుకోని పాలకులు
- ఎన్నికలు సమీపిస్తున్నందున బాగుచేయాలని కోరుతున్న ప్రజలు



నో సిగ్నల్ చూపుతున్న సీసీ టీవీ మానిటర్

మొయినాబాద్‌రూరల్: శాంతి భద్రతల పరిరక్షణకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నేను సైతం కార్యక్రమం తీసుకుంది. ఇందులో ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. మూడేళ్ల క్రితం హిమాయత్‌నగర్, అమ్డాపూర్, చిన్నమంగళారం, కనకమామిడి, ఎన్కేపల్లి, అజీజ్‌నగర్, బాకారం తదితర గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. నేడు నిర్వహణలోపం కారణంగా అవి పనిచేయడం లేదు. ప్రజలు ప్రజాప్రతినిధులకు, అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. ఏర్పాటు చేసిన అన్ని గ్రామాల్లో అవి అలంకారప్రాయంగానే మారాయి. ఇప్పటికైనా పాలకులు స్పందించి వాటికి మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

చెప్పుకొనేందుకే..



సీసీ కెమెరాలు చెప్పుకునేందుకే ఉన్నాయి. ఎన్నికలు సమీపిస్తున్నందున అప్రమత్తంగా ఉండాలి. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి వాటిని బాగు చేయించాలి.

– బి.నర్సింహ, హిమాయత్‌నగర్ గ్రామస్తుడు

ఏడాది పనిచేశాయి



మూడేళ్ల క్రితం 30 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. రెండేళ్లుగా పనిచేయడం లేదు. పంచాయతీ నుంచి మరమ్మతులు చేయించే వీలు లేదు. దాతలు సహకారంతో బాగు చేయిస్తాం.

– మంజుల, సర్పంచ్, హిమాయత్‌నగర్

ఎన్నికల వేళ తప్పనిసరి



మూడేళ్ల క్రితం దాతల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. ఇప్పుడు పని చేయడం లేదు. ఈ సీసీ కెమెరాలు ఉపయోగపడేలా ప్రజాప్రతినిధులు, సంబంధితులు చూడాలి.

– యాదయ్య, వార్డు సభ్యుడు, హిమాయత్‌నగర్

నూనె గింజల సాగు మేలు

సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్



రైతులకు నూనె గింజలు పంపిణీ చేస్తున్న రత్నాకర్

షాబాద్: రైతులు నూనె గింజల సాగుపై దృష్టి సారించాలని సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ గొల్లపల్లి రత్నాకర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముద్దెంగూడలో రైతులకు నూనె గింజల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెల్ల కుసుమ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. నూనె గింజల సాగును ప్రోత్సహించేందుకు భారతీయ నూనె గింజల పరిశోధన స్థానం రాజేంద్రనగర్ వారి సహకారంతో రైతులకు సుగుణమాల రైతు ఉత్పత్తిదారుల సంఘం ద్వారా కుసుమ సాగులో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు, ఎరువుల యాజమాన్యం, తెగుళ్ల నివారణపై రైతులకు వివరించారు. రైతులకు ఐఎస్ఎఫ్ 764 రకం కుసుమ విత్తనాలు, విత్తనశుద్ధి కోసం ట్రైకోడెర్మ పంపిణీ చేశామన్నారు. సంఘం చైర్మన్ లింగం, మాజీ ఎంపీపీ కూర వెంకటయ్య, సర్పంచ్ జయమ్మ, మాజీ సర్ప ంచ్ భూపతిరాజు, సభ్యులు యాదవరెడ్డి, గోపాల్‌రెడ్డి, అంజయ్య, మల్లారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, అంజిరెడ్డి, ప్రవీణ్, శంకరయ్య, రైతులు తదితరులున్నారు.

స్థానికులకే 'డబుల్' ఇళ్లు కేటాయించాలి

సీపీఎం నియోజకవర్గ ఇన్‌చార్జి దేవేందర్



మాట్లాడుతున్న దేవేందర్

శంకర్‌పల్లి: పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను స్థానికులకే కేటాయించాలని సీపీఎం నియోజకవర్గ ఇన్‌చార్జి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో పట్టణ నాయకుడు నర్సింహ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ కేంద్రంలో 1,512 డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించి కేవలం 151 ఇళ్లు స్థానికులకు కేటాయించి మిగిలినవి స్థానికేతరులకు అప్పగించడం సమంజసం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత స్థానిక డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద పేదలతో గుడిసెలు వేయిస్తామని ప్రకటించారు. ఎన్నికల్లో ప్రజలు అధికార పార్టీ నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేశ్, సురేశ్, జ్యోతి భవాణి, సుమరీన్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను వివరించండి

బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ విజయ్‌కుమార్



మాట్లాడుతున్న డాక్టర్ విజయ్‌కుమార్

షాద్‌నగర్‌రూరల్: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కేంద్రప్రభుత్వ పథకాలపై నేతలు విస్తృత ప్రచారం చేయాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ టంగుటూరి విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కోర్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షాద్‌నగర్‌లో బీజేపీ గెలుపునకు సైనికుల్లా పనిచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వివరించాలన్నారు. ఈనెల 16 నుంచి బూత్ స్థాయి నుంచి ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఓడించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, అందె బాబయ్య, చెంది మహేందర్‌రెడ్డి, నర్సింహగౌడ్, కమ్మరి భూపాలాచారి, కక్కునూరి వెంకటేష్‌గుప్తా పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి నిరంతర కృషి

అంతారం సర్పంచ్ సులోచనగౌడ్



మాట్లాడుతున్న సర్పంచ్ సులోచనగౌడ్

చేవెళ్ల: గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని అంతారం సర్పంచ్ సులోచన అంజయ్యగౌడ్ అన్నారు. మండల పరిధిలోని అంతారం గ్రామంలో శుక్రవారం ఆమె బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. అంతారం గ్రామంలో ఐదేళ్లకు ముందు అభివృద్ధి ఇప్పుడు జరిగిన మార్పును ప్రజలు గుర్తిస్తారన్నారు. తనకు సర్పంచ్‌గా అవకాశం కల్పించిన ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే పనిచేస్తున్నానని చెప్పారు. రూ.2కోట్ల నిధులతో సీసీ రోడ్లు, యూజీడీ పనులు చేపట్టామన్నారు. గ్రామ సరిహద్దులో మైనింగ్ వల్ల గ్రామానికి డీఎంఎఫ్‌టీ నిధులు రూ.80లక్షలు, పంచాయతీకి వచ్చిన రూ.40లక్షలు, హెచ్ఎండీఏ నుంచి రూ.10లక్షలు, ఎస్ఆర్ఈజీఎస్ రూ.10లక్షలు, పంచాయతీ భవనం నిర్మాణానికి రూ.20లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. రూ.40లక్షల దాతల సహకారంతోనూ పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేయించేందుకు కృషి చేస్తానన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాల రూపురేఖలు మారాయన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ విఠలయ్య, అంజయ్యగౌడ్, నాయకులు రామస్వామి, బీఆర్ఎస్ నాయకులు రామస్వామి, వీరాంజనేయులు, ఆంజనేయులు, వీరస్వామి తదితరులున్నారు.

కాంగ్రెస్ శ్రీరాంనగర్ కమిటీ నియామకం



సత్యనారాయణకు నియామకపత్రం అందజేస్తున్న మాణయ్య

మొయినాబాద్: కాంగ్రెస్ పార్టీ శ్రీరాంనగర్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఇ.సత్యనారాయణ నియమితులయ్యారు. మండల పరిధిలోని శ్రీరాంనగర్‌లో శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు మాణయ్య ఆధ్వర్యంలో గ్రామ కమిటీ నియామకం చేపట్టారు. అధ్యక్షుడిగా సత్యనారాయణతోపాటు ఉపాధ్యక్షులుగా రాజు, భరత్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా మహేందర్‌రెడ్డి, కార్యదర్శులుగా మహిపాల్‌రెడ్డి, విఠల్, చక్రపాని, శివను ఎంపిక చేశారు. అదే విధంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా మధు, ఉపాధ్యక్షుడిగా సాయి, ప్రధాన కార్యదర్శిగా రాజేశ్, బీసీ సెల్ అధ్యక్షుడిగా సురేశ్, ఉపాధ్యక్షుడిగా మహేందర్, ప్రధాన కార్యదర్శిగా సుధాకర్‌రెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షుడిగా రాజు, ఉపాధ్యక్షుడిగా సందీప్, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్, కార్యదర్శిగా జంగయ్య, ఫిషర్‌మెన్ అధ్యక్షుడిగా శ్రీను, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్, కార్యదర్శులుగా పాండు, అంజిని నియమించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు రాంరెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మాధవరెడ్డి, మహేందర్ ముదిరాజ్, జంగారెడ్డి, అంతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, రాజేందర్‌గౌడ్, నిరంజన్‌గౌడ్, మహిపాల్‌గౌడ్, మల్లేశ్, శ్రీశైలం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతస్థాయికి ఎదగాలి



బదిలీపై వెళ్లిన లెక్చరర్లను సత్కరిస్తున్న సిబ్బంది

ఆమనగల్లు: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అనసూయ పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం బదిలీ అయిన లెక్చరర్లు శ్రీనివాస్, శ్రీదేవి, వెంకటలక్ష్మిలను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. జూనియర్ కళాశాలకు బదిలీపై వచ్చిన లెక్చరర్లు నాగమణి, పర్వతాలు, విష్ణు, లక్ష్మన్న, రవిలకు విద్యార్థులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎస్ఐ బాల్‌రాం విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

పూల పండుగ

బతుకమ్మ ఆడిపాడిన ఉపాధ్యాయులు, విద్యార్థినులు

పట్టణంలోని విజ్ఞాన్ డిగ్రీ కళాశాల, కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చారు. అనంతరం ఒక్క దగ్గర చేర్చి ఆడి పాడుతూ సందడి చేశారు. ప్రకృతిని కాపాడుకునే పండుగ బతుకమ్మ అని వివరించారు. – షాద్‌నగర్‌రూరల్



బతుకమ్మలతో విజ్ఞాన్ డిగ్రీ కళాశాల విద్యార్థినులు



కృష్ణవేణి పాఠశాలలో బతుకమ్మను తయారు చేస్తున్నఉపాధ్యాయులు



కృష్ణవేణి పాఠశాలలో బతుకమ్మలతో ఉపాధ్యాయులు

టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేయాలి

సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పర్వతాలు



సమావేశంలో మాట్లాడుతున్న పర్వతాలు

షాద్‌నగర్ రూరల్: టీఎస్‌పీఎస్సీ బోర్డును ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఓ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల సివిల్ పరీక్షలు రద్దు అయ్యాయన్నారు. దీంతో నిరుద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేతకానితనానికి ఇది నిదర్శమన్నారు. ప్రభుత్వం వెంటనే బోర్డును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం బెంగుళూరు జాతీయ రహదారిపై అఖిల పక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపడతామన్నారు. ఈ ధర్నాకు నిరుద్యోగులు, అఖిల పక్ష నేతలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీను, రాయికల్ శ్రీనివాస్, సీతారాం, జగన్, ఈశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

తేది: 13-10-2023

నా క్లయింట్లు శ్రీమతి స్వప్న తివారి భర్త బాలాజీ ప్రసాద్ తివారి మరియు శ్రీమతి పూజ తివారి భర్త హనుమాన్ ప్రసాద్ తివారి వారు తదుపరి కొనుగోలుదారు అస్తి అనగా రంగారెడ్డి జిల్లా, గండిపేట్ మండలం, వట్టినాగులపల్లి గ్రామం వద్ద గల సర్వే నం. 35లోని విస్తీర్ణం ఎ. 3.15 గుంటలు మరియు సర్వే నం. 36లో విస్తీర్ణం ఎ. 3.15 గుంటలు, మొత్తం ఎ. 6.30 గుంటల విస్తీర్ణం గల భూమిని విభజించాలని కోరుతూ వారి తల్లి మరియు సోదరులు 1) శ్రీమతి ఉమ దూబె, 2) పవన్ ప్రసాద్ దూబె, 3) అమిత్ ప్రసాద్ దూబె మరియు 4) శ్రీ ఎ. రఘురామ్ పై ఎల్.బి.నగర్ వద్ద అడిషినల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జి, రంగారెడ్డి జిల్లా వారి సమక్షంలో O.S. No. 698 ఆఫ్ 2023 లో ఒక దావా దాఖలు చేసారని మరియు సదరు దావాలో మూడవ పార్టీలకు పైన తెలిపిన సదరు ఆస్తిని అన్యాక్రాంతం చేయుట నుండి ప్రతివాదులను నిరోధిస్తూ I.A. No. 1050 ఆఫ్ 2023 ను కూడా నా క్లయింట్లు దాఖలు చేసారని మరియు గౌరవనీయ న్యాయస్థానం వారు ఏ రూపేణలోను పైన తెలిపిన సదరు ఆస్తిని అన్యాక్రాంతం చేయుట నుండి పైన తెలిపిన సదరు ప్రతివాదులను నిరోధిస్తూ నా క్లయింట్ల పక్షాన మధ్యంతర నిషేధ ఉత్తర్వును మంజూరు చేసారని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. అందువలన, పైన తెలిపిన సదరు ఆస్తిని కొనుగోలు చేయరాదని సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది మరియు ఈ నోటీసును ఖాతరు చేయకుండా ఎవరైనా వ్యక్తులు ముందుకు కొనసాగితే వారు తమ స్వంత నష్టపూచీలకు వారే బాధ్యులవుతారు మరియు సదరు అమ్మకం లావాదేవీ చెల్లనేరదు మరియు వారిపై తగిన సివిల్ మరియు క్రిమినల్ ప్రొసీడింగ్స్ చేపట్టబడును.

Sd/- కె. చంద్రశేఖర్ రావు

అడ్వకేట్

#8-4-367/355, వినాయక్ రావు నగర్, బోరబండ, హైదరాబాద్-500018. ఫోన్: 9440048250

'విశ్వరూప మహాసభ' పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కొత్తూరు: విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కో ఇన్‌చార్జి అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ఎస్సీ వర్గీకరణ చేపట్టకపోవడంతో మాదిగ, ఉపకులాలకు చెందిన విద్యార్థులు, ఉద్యోగులు అన్నివిధాలుగా నష్టపోతున్నారన్నారు. వర్గీకరణకు అన్ని పార్టీలు మద్దతివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట జంగయ్య, శివశేఖర్, రమేశ్, నారాయణ, నరసింహ, జనార్దన్, స్వామి, ఆంజనేయులు, మధు తదితరులు పాల్గొన్నారు.

నిధుల్లేవు.. బిల్లులురావు!

- సాదాసీదాగా మండల సమావేశం
- ఇబ్బందుల్లో సర్పంచ్‌లు
- పట్టించుకోని ఉన్నతాధికారులు

ఆమనగల్లు: గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు నెలలు గడుస్తున్నా బిల్లులు చెల్లించడం లేదని పలువురు సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో చేసిన పనులకు నిధులు విడుదల కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సర్పంచులు ఆవేదన వ్యక్తంచేశారు. ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశం హాల్లో శుక్రవారం ఎంపీపీ అనిత విజయ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభం కాగానే వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దోనాదుల కుమార్, సరితపంతునాయక్, నిట్టె మంగమ్మలు సమావేశం నుంచి వెళ్లిపోయారు. అనంతరం వివిధ అంశాలపై సమీక్ష ప్రారంభించారు. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో సమావేశం ఎలాంటి తీర్మానాలు చేయకుండా కేవలం అరగంటలో ముగించారు. గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులను చేపట్టామని వాటికి సంబంధించి నెలలు గడుస్తున్నా తమకు మాత్రం బిల్లులు ఇవ్వడం లేదని సర్పంచులు తిప్పిరెడ్డి నర్సింహారెడ్డి, పబ్బతి శ్రీనయ్య, లక్ష్మణ్‌లు చెబుతున్నారు. గ్రామాలకు నిధులు విడుదలకాకపోవడంతో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టడానికి అవకాశం లేక ప్రజల నుంచి మాటలు పడాల్సి వస్తుందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే బిల్లులు మంజూరు చేయాలని సర్పంచ్‌లు కోరారు. గ్రామాలలో ఈజీఎస్ పనులు సరిగా జరగడం లేదని, ఈజీఎస్ ఏపీఓ మాధవరెడ్డి గ్రామాల్లో పర్యటించడం లేదని సర్పంచ్ పబ్బతి శ్రీనయ్య ఆరోపించారు. మంగళపల్లి నుంచి చెన్నారం రోడ్డులో కాలువపై బ్రిడ్జి మంజూరైనట్టు పత్రికలలో వచ్చిన విషయం గురించి ప్రస్తావన వచ్చింది. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు ఎన్ని మంజూరయ్యాయో చెప్పాలని సర్పంచ్ నర్సింహారెడ్డి కోరారు. మండల అభివృద్ధికి అందరు సహకరించాలని అనిత కోరారు. సమావేశంలో ఎంపీడీఓ ఫారూక్‌హుస్సేన్, తహసీల్దార్ లలిత, అధికారులు సీతారాం, శంకర్‌నాయక్, తిరుపతిరెడ్డి, అరుణకుమారి, డాక్టర్ పరిక్షిత్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి: కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంకటాపూర్, వెంకటాపూర్‌తండా, జంగారెడ్డిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు పదవులు ముఖ్యం కాదని, పదవులు ఉంటాయి, పోతాయని, మన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే తనకు ముఖ్యమని పేర్కొన్నారు. గడప గడపకు కాంగ్రెస్‌లో భాగంగా కసిరెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూలు చల్లుతూ స్వాగతం పలికారు.

వరలక్ష్మిరెడ్డి కాంగ్రెస్‌లో చేరిక..

జంగారెడ్డిపల్లి సర్పంచ్ ఎన్నం వరలక్ష్మిరాజేందర్ రెడ్డి కసిరెడ్డి సమక్షంలో 100 మంది నాయకులతో పార్టీలో చేరారు. కసిరెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైందన్నారు. కల్వకుర్తి ఎత్తి పోతల పథకంలో భూములు కోల్పోయిన బాధితులకు ఎమ్మెల్యే పరిహారం ఇప్పించలేకపోయాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గిరిజన అభివృద్ధి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు హన్మనాయక్, టీపీసీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాసురెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భగవాన్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి రవీందర్‌యాదవ్, యూత్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, సోషల్ మీడియా అసెంబ్లీ ఇంచార్జ్ అజీం, ఎంపీపీ కమ్లి మోత్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మోసం చేసేందుకే శంకుస్థాపనలు

బీజేపీ మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్

కేశంపేట: బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు ఎన్నికల కోడ్ వస్తుందనే ఉద్దేశ్యంతోనే గ్రామాల్లో శంకుస్థాపనలు చేశారని బీజేపీ మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని సంగెం గ్రా మంలో బీజేపీ కార్యకర్తలతో సమావేశమయ్యా రు. ఈ సందర్భంగా నర్సింహయాదవ్ మాట్లాడుతూ.. పదేళ్లుగా పట్టించుకోని నాయకులు ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసే శంకుస్థాపనలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా బీజేపీ గెలుపును ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో నరేందర్‌రెడ్డి, తిరుపతి, శ్రీనివాస్, చందు, జంగ య్య, ఆంజనేయులు, భూపాల్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరి

షాబాద్ సీఐ యాదయ్యగౌడ్



షాబాద్: సైబర్ నేరాలపై ప్రతీ ఒక్కరు అవగాహన పెంచుకోవాలని షాబాద్ సీఐ యాదయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన పీఎస్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. అపరిచిత నెంబర్ల నుంచి వచ్చే లింకులను ఓపెన్ చేయొద్దని సూచించారు. ఓటీపీ ఎవరు అడిగినా చెప్పవద్దన్నారు. బహుమతి లేదా లాటరీ వచ్చిందని మొదట కొంత మొత్తం డబ్బు చెల్లించాలని చెబితే వారికి డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయవద్దన్నారు, బ్యాంక్ కేవీసీ అప్‌డేట్ కోసం ఎనీడెస్క్ యాప్ వేసుకోవాలని సూచిస్తే వాటిపై స్పందిచవద్దన్నారు. ఉద్యోగం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు, మీరు సెలెక్ట్ అయ్యారని చెప్పి ముందుగా ఫార్మాలిటీస్ కోసం డబ్బులు కట్టాలని అడిగితే అది మోసమని తెలుసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో మీ డబ్బు పెట్టుబడిగా పెడితే తక్కువ సమయంలోనే రెండింతలు, మూడింతలు అవుతాయని చెబుతుండే వారిని నమ్మొద్దని చెప్పారు. అపరిచిత వ్యక్తులు పంపిన క్యూర్ స్కాన్ చేయడమంటే డబ్బులు మీ ఖాతాలో నుండి పంపడం, అంతేగాని డబ్బులు మీ ఖాతాలోకి రావడం కాదన్నారు. ఫోటోలను వీడియోలను రికార్డ్ చేస్తారు వాటిని నగ్నంగా మార్ఫింగ్ చేసి మీ స్నేహితులకి, బంధువులకి పంపిస్తామని చెప్పి డబ్బులకోసం బెదిరిస్తారు. ప్రజలందరు అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలన్నారు.


కుల సంఘం నేతలు పార్టీలకు వత్తాసు సరికాదు

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోపాల్



చేవెళ్ల: కుల సంఘం నాయకులు పార్టీలకు అతీతంగా ఉండకుండా బీఆర్‌ఎస్ అధ్యక్షుడిగా మాట్లాడడం సరికానది కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర గోపాల్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కురుమ సంఘం మండల అధ్యక్షుడు కసిరె వెంకటేశ్ బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడిగా మాట్లాడుతూ.. జాతీయ కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం సరికాదన్నారు. ఆయన కురుమ సంఘం అధ్యక్షుడిగా ఏం చేశారో చెప్పాలన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం గొర్రెల కాపరుల నుంచి డీడీ కట్టించుకుని ఇప్పటికీ పంపిణీ చేయడం లేదు వాటిపై ప్రశ్నించరేం అని నిలదీశారు.

'కమలం' గూటికి కాంగ్రెస్ శ్రేణులు



బీజేపీలో చేరిన మల్కాపహడ్, దేవులనాయక్ తండా వాసులు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలం మల్కాపహడ్, దేవులనాయక్ తండా వాసులు శుక్రవారం బీజేపీలో చేరినట్లు గిరిజన మోర్చా మండల కమిటీ అధ్యక్షుడు విఠల్‌నాయక్ తెలిపారు. బీజేపీ నేత పాలమూరి విష్ణువర్దన్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌పై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లి బీజేపీలో చేరారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, రాంచందర్, శంకర్, సంతోష్, నాగేశ్, లీలాబాయ్, లక్ష్మి, తులసి తదితరులు పాల్గొన్నారు.


పోలీసుల తనిఖీల్లో.. నగదు పట్టివేత

శంకర్‌పల్లి: పోలీసుల తనిఖీలో భారీగా నగదు పట్టుబడింది. మోకిల పోలీసులు జన్వాడ చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం సాయంత్రం తనిఖీలు చేపట్టారు. అయితే వాహనాలను తనిఖీ చేస్తుండగా ఓ కారులో రూ. 1,50,000 నగదు పట్టుబడింది. నగదుకు సంబంధించి సరైన పత్రాలు చూపించకపోవడంతో పోలీసులు నగదును స్వాధీనం చేసుకొని.. అధికారులకు అప్పగించారు.

నిద్రావస్థలో 'నేను సైతం'

ఎటువంటి సంఘటనసైనా ముందుగా పసిగట్టే మూడో కన్ను నిద్రావస్థలో ఉంది. పాలకుల నిర్లక్ష్యంతో నిఘా నేత్రం నేడు గుడ్డిదయింది.

- దాతల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు
- రెండేళ్లుగా పనిచేయని వైనం
- పట్టించుకోని పాలకులు
- ఎన్నికలు సమీపిస్తున్నందున బాగుచేయాలని కోరుతున్న ప్రజలు



నో సిగ్నల్ చూపుతున్న సీసీ టీవీ మానిటర్

మొయినాబాద్‌రూరల్: శాంతి భద్రతల పరిరక్షణకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నేను సైతం కార్యక్రమం తీసుకుంది. ఇందులో ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. మూడేళ్ల క్రితం హిమాయత్‌నగర్, అమ్డాపూర్, చిన్నమంగళారం, కనకమామిడి, ఎన్కేపల్లి, అజీజ్‌నగర్, బాకారం తదితర గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. నేడు నిర్వహణలోపం కారణంగా అవి పనిచేయడం లేదు. ప్రజలు ప్రజాప్రతినిధులకు, అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. ఏర్పాటు చేసిన అన్ని గ్రామాల్లో అవి అలంకారప్రాయంగానే మారాయి. ఇప్పటికైనా పాలకులు స్పందించి వాటికి మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

చెప్పకొనేందుకే..



సీసీ కెమెరాలు చెప్పుకునేందుకే ఉన్నాయి. ఎన్నికలు సమీపిస్తున్నందున అప్రమత్తంగా ఉండాలి. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి వాటిని బాగు చేయించాలి.

– బి.నర్సింహ, హిమాయత్‌నగర్ గ్రామస్తుడు

ఏడాది పనిచేశాయి



మూడేళ్ల క్రితం 30 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. రెండేళ్లుగా పనిచేయడం లేదు. పంచాయతీ నుంచి మరమ్మతులు చేయించే వీలు లేదు. దాతలు సహకారంతో బాగు చేయిస్తాం.

– మంజుల, సర్పంచ్, హిమాయత్‌నగర్

ఎన్నికల వేళ తప్పనిసరి



మూడేళ్ల క్రితం దాతల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. ఇప్పుడు పని చేయడం లేదు. ఈ సీసీ కెమెరాలు ఉపయోగపడేలా ప్రజాప్రతినిధులు, సంబంధితులు చూడాలి.

– యాదయ్య, వార్డు సభ్యుడు, హిమాయత్‌నగర్

నూనె గింజల సాగు మేలు

సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్



రైతులకు నూనె గింజలు పంపిణీ చేస్తున్న రత్నాకర్

షాబాద్: రైతులు నూనె గింజల సాగుపై దృష్టి సారించాలని సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ గొల్లపల్లి రత్నాకర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముద్దెంగూడలో రైతులకు నూనె గింజల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెల్ల కుసుమ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. నూనె గింజల సాగును ప్రోత్సహించేందుకు భారతీయ నూనె గింజల పరిశోధన స్థానం రాజేంద్రనగర్ వారి సహకారంతో రైతులకు సుగుణమాల రైతు ఉత్పత్తిదారుల సంఘం ద్వారా కుసుమ సాగులో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు, ఎరువుల యాజమాన్యం, తెగుళ్ల నివారణపై రైతులకు వివరించారు. రైతులకు ఐఎస్ఎఫ్ 764 రకం కుసుమ విత్తనాలు, విత్తనశుద్ధి కోసం ట్రైకోడెర్మ పంపిణీ చేశామన్నారు. సంఘం చైర్మన్ లింగం, మాజీ ఎంపీపీ కూర వెంకటయ్య, సర్పంచ్ జయమ్మ, మాజీ సర్ప ంచ్ భూపతిరాజు, సభ్యులు యాదవరెడ్డి, గోపాల్‌రెడ్డి, అంజయ్య, మల్లారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, అంజిరెడ్డి, ప్రవీణ్, శంకరయ్య, రైతులు తదితరులున్నారు.

స్థానికులకే 'డబుల్' ఇళ్లు కేటాయించాలి

సీపీఎం నియోజకవర్గ ఇన్‌చార్జి దేవేందర్



మాట్లాడుతున్న దేవేందర్

శంకర్‌పల్లి: పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను స్థానికులకే కేటాయించాలని సీపీఎం నియోజకవర్గ ఇన్‌చార్జి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో పట్టణ నాయకుడు నర్సింహ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ కేంద్రంలో 1,512 డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించి కేవలం 151 ఇళ్లు స్థానికులకు కేటాయించి మిగిలినవి స్థానికేతరులకు అప్పగించడం సమంజసం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత స్థానిక డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద పేదలతో గుడిసెలు వేయిస్తామని ప్రకటించారు. ఎన్నికల్లో ప్రజలు అధికార పార్టీ నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేశ్, సురేశ్, జ్యోతి భవాణి, సుమరీన్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను వివరించండి

బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ విజయ్‌కుమార్



మాట్లాడుతున్న డాక్టర్ విజయ్‌కుమార్

షాద్‌నగర్‌రూరల్: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కేంద్రప్రభుత్వ పథకాలపై నేతలు విస్తృత ప్రచారం చేయాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ టంగుటూరి విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కోర్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షాద్‌నగర్‌లో బీజేపీ గెలుపునకు సైనికుల్లా పనిచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వివరించాలన్నారు. ఈనెల 16 నుంచి బూత్ స్థాయి నుంచి ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లను ఓడించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, అందె బాబయ్య, చెంది మహేందర్‌రెడ్డి, నర్సింహగౌడ్, కమ్మరి భూపాలాచారి, కక్కునూరి వెంకటేష్‌గుప్తా పాల్గొన్నారు.

పూల పండుగ

బతుకమ్మ ఆడిపాడిన ఉపాధ్యాయులు, విద్యార్థినులు

పట్టణంలోని విజ్ఞాన్ డిగ్రీ కళాశాల, కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చారు. అనంతరం ఒక్క దగ్గర చేర్చి ఆడి పాడుతూ సందడి చేశారు. ప్రకృతిని కాపాడుకునే పండుగ బతుకమ్మ అని వివరించారు. – షాద్‌నగర్‌రూరల్



బతుకమ్మలతో విజ్ఞాన్ డిగ్రీ కళాశాల విద్యార్థినులు



కృష్ణవేణి పాఠశాలలో బతుకమ్మను తయారు చేస్తున్నఉపాధ్యాయులు



కృష్ణవేణి పాఠశాలలో బతుకమ్మలతో ఉపాధ్యాయులు

గ్రామాభివృద్ధికి నిరంతర కృషి

అంతారం సర్పంచ్ సులోచనగౌడ్



మాట్లాడుతున్న సర్పంచ్ సులోచనగౌడ్

చేవెళ్ల: గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని అంతారం సర్పంచ్ సులోచన అంజయ్యగౌడ్ అన్నారు. మండల పరిధిలోని అంతారం గ్రామంలో శుక్రవారం ఆమె బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. అంతారం గ్రామంలో ఐదేళ్లకు ముందు అభివృద్ధి ఇప్పుడు జరిగిన మార్పును ప్రజలు గురిస్తారన్నారు. తనకు సర్పంచ్‌గా అవకాశం కల్పించిన ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే పనిచేస్తున్నానని చెప్పారు. రూ.2కోట్ల నిధులతో సీసీ రోడ్లు, యూజీడీ పనులు చేపట్టామన్నారు. గ్రామ సరిహద్దులో మైనింగ్ వల్ల గ్రామానికి డీఎంఎఫ్‌టీ నిధులు రూ.80లక్షలు, పంచాయతీకి వచ్చిన రూ.40లక్షలు, హెచ్‌ఎండీఏ నుంచి రూ.10లక్షలు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ రూ.10లక్షలు, పంచాయతీ భవనం నిర్మాణానికి రూ.20లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. రూ.40లక్షల దాతల సహకారంతోనూ పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేయించేందుకు కృషి చేస్తానన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాల రూపురేఖలు మారాయన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ విఠలయ్య, అంజయ్యగౌడ్, నాయకులు రామస్వామి, బీఆర్‌ఎస్ నాయకులు రామస్వామి, వీరాంజనేయులు, ఆంజనేయులు, వీరస్వామి తదితరులున్నారు.

టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేయాలి

సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పర్వతాలు



సమావేశంలో మాట్లాడుతున్న పర్వతాలు

షాద్‌నగర్ రూరల్: టీఎస్‌పీఎస్సీ బోర్డును ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఓ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల సివిల్ పరీక్షలు రద్దు అయ్యాయన్నారు. దీంతో నిరుద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేతకానితనానికి ఇది నిదర్శమన్నారు. ప్రభుత్వం వెంటనే బోర్డును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం బెంగుళూరు జాతీయ రహదారిపై అఖిల పక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపడతామన్నారు. ఈ ధర్నాకు నిరుద్యోగులు, అఖిల పక్ష నేతలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీను, రాయికల్ శ్రీనివాస్, సీతారాం, జగన్, ఈశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రీరాంనగర్ కమిటీ నియామకం



సత్యనారాయణకు నియామకపత్రం అందజేస్తున్న మాణయ్య

మొయినాబాద్: కాంగ్రెస్ పార్టీ శ్రీరాంనగర్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఇ.సత్యనారాయణ నియమితులయ్యారు. మండల పరిధిలోని శ్రీరాంనగర్‌లో శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు మాణయ్య ఆధ్వర్యంలో గ్రామ కమిటీ నియామకం చేపట్టారు. అధ్యక్షుడిగా సత్యనారాయణతోపాటు ఉపాధ్యక్షులుగా రాజు, భరత్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా మహేందర్‌రెడ్డి, కార్యదర్శులుగా మహిపాల్‌రెడ్డి, విఠల్, చక్రపాని, శివను ఎంపిక చేశారు. అదే విధంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా మధు, ఉపాధ్యక్షుడిగా సాయి, ప్రధాన కార్యదర్శిగా రాజేశ్, బీసీ సెల్ అధ్యక్షుడిగా సురేశ్, ఉపాధ్యక్షుడిగా మహేందర్, ప్రధాన కార్యదర్శిగా సుధాకర్‌రెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షుడిగా రాజు, ఉపాధ్యక్షుడిగా సందీప్, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్, కార్యదర్శిగా జంగయ్య, ఫిషర్‌మెన్ అధ్యక్షుడిగా శ్రీను, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్, కార్యదర్శులుగా పాండు, అంజిని నియమించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు రాంరెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మాధవరెడ్డి, మహేందర్ ముదిరాజ్, జంగారెడ్డి, అంతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, రాజేందర్‌గౌడ్, నిరంజన్‌గౌడ్, మహిపాల్‌గౌడ్, మల్లేశ్, శ్రీశైలం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'విశ్వరూప మహాసభ' పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కొత్తూరు: విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కో ఇన్‌చార్జి అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ఎస్సీ వర్గీకరణ చేపట్టకపోవడంతో మాదిగ, ఉపకులాలకు చెందిన విద్యార్థులు, ఉద్యోగులు అన్నివిధాలుగా నష్టపోతున్నారన్నారు. వర్గీకరణకు అన్ని పార్టీలు మద్దతివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట జంగయ్య, శివశేఖర్, రమేశ్, నారాయణ, నరసింహ, జనార్దన్, స్వామి, ఆంజనేయులు, మధు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి: కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంకటాపూర్, వెంకటాపూర్‌తండా, జంగారెడ్డిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు పదవులు ముఖ్యం కాదని, పదవులు ఉంటాయి, పోతాయని, మన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే తనకు ముఖ్యమని పేర్కొన్నారు. గడప గడపకు కాంగ్రెస్‌లో భాగంగా కసిరెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూలు చల్లుతూ స్వాగతం పలికారు.

వరలక్ష్మిరెడ్డి కాంగ్రెస్‌లో చేరిక..

జంగారెడ్డిపల్లి సర్పంచ్ ఎన్నం వరలక్ష్మిరాజేందర్ రెడ్డి కసిరెడ్డి సమక్షంలో 100 మంది నాయకులతో పార్టీలో చేరారు. కసిరెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైందన్నారు. కల్వకుర్తి ఎత్తి పోతల పథకంలో భూములు కోల్పోయిన బాధితులకు ఎమ్మెల్యే పరిహారం ఇప్పించలేకపోయాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గిరిజన అభివృద్ధి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు హన్మనాయక్, టీపీసీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాసురెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భగ్‌వాన్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి రవీందర్‌యాదవ్, యూత్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, సోషల్ మీడియా అసెంబ్లీ ఇంచార్జ్ అజీం, ఎంపీపీ కమ్లి మోత్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతస్థాయికి ఎదగాలి



బదిలీపై వెళ్లిన లెక్చరర్‌లను సత్కరిస్తున్న సిబ్బంది

ఆమనగల్లు: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అనసూయ పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం బదిలీ అయిన లెక్చరర్లు శ్రీనివాస్, శ్రీదేవి, వెంకటలక్ష్మిలను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. జూనియర్ కళాశాలకు బదిలీపై వచ్చిన లెక్చరర్లు నాగమణి, పర్వతాలు, విష్ణు, లక్ష్మన్న, రవిలకు విద్యార్థులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎస్ఐ బాల్‌రాం విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

నిధుల్లేవు.. బిల్లులురావు!

- సాదాసీదాగా మండల సమావేశం
- ఇబ్బందుల్లో సర్పంచ్‌లు
- పట్టించుకోని ఉన్నతాధికారులు

ఆమనగల్లు: గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు నెలలు గడుస్తున్నా బిల్లులు చెల్లించడం లేదని పలువురు సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో చేసిన పనులకు నిధులు విడుదల కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సర్పంచులు ఆవేదన వ్యక్తంచేశారు. ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశం హాల్లో శుక్రవారం ఎంపీపీ అనిత విజయ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభం కాగానే వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దోనాదుల కుమార్, సరితపంతునాయక్, నిట్టె మంగమ్మలు సమావేశం నుంచి వెళ్లిపోయారు. అనంతరం వివిధ అంశాలపై సమీక్ష ప్రారంభించారు. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో సమావేశం ఎలాంటి తీర్మానాలు చేయకుండా కేవలం అరగంటలో ముగించారు. గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులను చేపట్టామని వాటికి సంబంధించి నెలలు గడుస్తున్నా తమకు మాత్రం బిల్లులు ఇవ్వడం లేదని సర్పంచులు తిప్పిరెడ్డి నర్సింహారెడ్డి, పబ్బతి శ్రీనయ్య, లక్ష్మణ్‌లు చెబుతున్నారు. గ్రామాలకు నిధులు విడుదలకాకపోవడంతో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టడానికి అవకాశం లేక ప్రజల నుంచి మాటలు పడాల్సి వస్తుందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే బిల్లులు మంజూరు చేయాలని సర్పంచ్‌లు కోరారు. గ్రామాలలో ఈజీఎస్ పనులు సరిగా జరగడం లేదని, ఈజీఎస్ ఏపీఓ మాధవరెడ్డి గ్రామాల్లో పర్యటించడం లేదని సర్పంచ్ పబ్బతి శ్రీనయ్య ఆరోపించారు. మంగళపల్లి నుంచి చెన్నారం రోడ్డులో కాలువపై బ్రిడ్జి మంజూరైనట్లు పత్రికలలో వచ్చిన విషయం గురించి ప్రస్తావన వచ్చింది. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు ఎన్ని మంజూరయ్యాయో చెప్పాలని సర్పంచ్ నర్సింహారెడ్డి కోరారు. మండల అబివృద్ధికి అందరు సహకరించాలని అనిత కోరారు. సమావేశంలో ఎంపీడీఓ ఫారూక్‌హుస్సేన్, తహసీల్దార్ లలిత, అధికారులు సీతారాం, శంకర్‌నాయక్, తిరుపతిరెడ్డి, అరుణకుమారి, డాక్టర్ పరిక్షిత్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.